# ఉద్యోగం వచ్చిన కొత్తలో

డా॥ ఆర్.బి. అంకం

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | మీ 'రిలీవింగ్ లెటరే' మీ 'అప్పాయింట్‌మెంట్ లెటర్'! | 13 |
| 2. | మీ ఇంజినీరింగ్ డిగ్రీని 'ఆకర్షణీయం'గా మార్చడం ఎలా? | 16 |
| 3. | సీరియస్‌గా తీసుకుంటే 'ఈ కెరీర్' ను మించిందే లేదు | 19 |
| 4. | ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ 'తగ్గాలో' కూడా తెలియాలి | 22 |
| 5. | బుల్స్, బేర్స్‌తో షం'షేర్' చేయండి! | 26 |
| 6. | 'దిశానిర్దేశం' చేస్తూ మీ దశను మార్చుకోండి | 29 |
| 7. | అదృష్టాన్ని జేబులో పెట్టుకు తిరగడం ఎలా? | 33 |
| 8. | మీ కెరీర్‌ను 'మేఘాలకు' తాకించండి! | 37 |
| 9. | ఐటీ సంక్షోభం.. నైపుణ్యమే 'అభయం!' | 40 |
| 10. | భలే ఛాన్సులే.. లలలాం.. లలలాం.. లక్కీ ఛాన్సులే! | 43 |
| 11. | బిల్ గేట్స్, జుకర్ బర్గ్ లను తొక్కేస్తున్నారు! | 46 |
| 12. | ఈ 'కోర్టు'లో మీకు సత్వరన్యాయం గ్యారంటీ! | 50 |
| 13. | ప్రపంచంలో టాప్ 5 చెత్త ఉద్యోగాలు ఏమిటో తెలుసా? | 53 |
| 14. | కెరీర్‌లో ఈ 4 సలహాలు అస్సలు వినకండి! | 56 |
| 15. | బోలెడు ఉద్యోగాలున్నాయి కానీ.. | 59 |
| 16. | మీ ఉద్యోగాన్ని ఎలా కాపాడుకోవాలో మీకు తెలుసా? | 62 |
| 17. | ఇలా చేస్తే ఆఫీస్‌లో మీకు పని 'భారం' అనిపించదు | 66 |
| 18. | ఇంటర్వ్యూలో ఈ 7 తప్పులు అస్సలు చేయకండి! | 69 |
| 19. | 'నెట్‌వర్క్' ఉంటే నెట్‌వర్త్ ఉన్నట్టే | 73 |
| 20. | ఆ రెండు అక్షరాలనూ ఇంటి పేరుగా మార్చుకుంటే మీ లైఫ్ మారిపోతుంది! | 76 |
| 21. | ఈ 6 కెరీర్స్‌తో చదువు లేకున్నా స్టార్ కావొచ్చు! | 79 |
| 22. | రోడ్ సైడ్ నుంచి రోల్స్ రాయిస్ దాకా తీసుకెళ్లే కెరీర్స్ | 84 |
| 23. | ఆఫీస్‌లో నిద్ర వస్తోందా? అయితే ఇలా చేయండి! | 87 |
| 24. | మన దేశంలో భారీగా జీతాలు వచ్చే ఉద్యోగాలు ఏమిటో తెలుసా? | 91 |

| | | |
|---|---|---|
| 25. | కేజ్రీవాల్, జేపీ ఒకవైపు.. ఉమేష్ చంద్ర, ఐవైఆర్ ఇంకోవైపు | 96 |
| 26. | 'బెస్ట్ ఎంప్లాయీ అవార్డ్' కావాలా? అయితే 4 టిప్స్ పాటించండి | 100 |
| 27. | ఇంటర్వ్యూలో 'తిరస్కరణ'ను దీటుగా ఎదుర్కోవాలంటే ఇలా చేయండి | 104 |
| 28. | అర్హత తక్కువైనా అదిరిపోయే జాబ్ కావాలంటే ఇలా చేయండి! | 107 |
| 29. | బిగ్ బాస్ కావాలనుకుంటున్నారా? అయితే ఈ 5 విషయాలూ నేర్చుకోండి! | 110 |
| 30. | ఇలా చేస్తే మీ జీతం పెరగడం ఖాయం! | 114 |
| 31. | బ్యాడ్ కొలీగ్స్‌ను హ్యాండిల్ చేయడం తెలుసా? | 117 |
| 32. | ప్రతీ ఉద్యోగీ అతిగా ఆలోచించేది దాని కోసమే! | 119 |
| 33. | మంచి కెరీర్‌కు ఈ నిర్ణయమే 'పెద్ద' దిక్కు! | 122 |
| 34. | కలెక్టర్ ఆమ్రపాలి..ఉద్యోగం..అబద్ధం! | 125 |
| 35. | ఇలా చేస్తే రిక్రూటర్లు మీకు పిలిచి ఉద్యోగం ఇస్తారు | 129 |
| 36. | లైఫ్‌లో కిక్ కావాలంటే ఈ జాబ్స్ చేయండి | 132 |
| 37. | ఒత్తిడి అస్సలు లేని ఉద్యోగాలు ఏమిటో తెలుసా? | 135 |
| 38. | నోటిఫికేషన్స్‌లో రాని జాబ్స్‌ను ఎలా వెతికి పట్టుకోవాలో తెలుసా? | 138 |
| 39. | నోటీస్ బోర్డుల్లో పెట్టని 'ఆఫీస్ మేనర్స్' ఏమిటో తెలుసా? | 141 |
| 40. | జాబ్ లో 'అన్‌ప్రొఫెషనల్' అనిపించుకోకూడదు అంటే ఈ పనులు చేయకండి! | 144 |
| 41. | 'నెక్స్ట్ ఏమిటి?' ఈ ప్రశ్న మిమ్మల్ని చీకాకు పెట్టకూడదంటే ఈ విధంగా చేయండి! | 147 |
| 42. | నెక్ట్స్ జనరేషన్‌లో బాగా డిమాండ్ ఉండే జాబ్స్ ఏమిటో తెలుసా? | 150 |
| 43. | ఇంటర్వ్యూ అనే యుద్ధంలో గెలవాలంటే ఇవన్నీ ఉండాలి | 153 |
| 44. | విభిన్నమైన ఉద్యోగం కావాలా? అయితే వీటిపై ఓ లుక్కేయండి! | 156 |
| 45. | కెరీర్‌లో పెను విపత్తు... డౌట్ సిండ్రోమ్!! | 159 |
| 46. | టెలిఫోనిక్ ఇంటర్వ్యూలో ఎలా మాట్లాడాలో మీకు తెలుసా? | 162 |
| 47. | ఇంటర్వ్యూలో మీ 'బాడీ లాంగ్వేజ్' ఇలా ఉండాలి..10 సూపర్ టిప్స్! | 165 |
| 48. | కేస్ స్టడీ : ప్రణాళిక లేని 'కెరీర్ ఛేంజ్' ఓ ప్రమాదం! | 168 |
| 49. | ఆన్‌లైన్ అప్లికేషన్‌లో 10 సూపర్ టిప్స్ | 171 |

| | | |
|---|---|---|
| 50. | ఇలా చేస్తే మీకు మంచి ఇంక్రిమెంట్, ప్రమోషన్ గ్యారంటీ! | 174 |
| 51. | ఆత్మసంతృప్తి, ఆర్థికస్థిరత్వం అందించే కెరీర్స్ ఏమిటో తెలుసా? | 177 |
| 52. | కేస్ స్టడీ : కెరీర్ ఎంపిక లో రాంగ్ స్టెప్.. జీవితానికి రాంగ్ టర్న్ | 180 |
| 53. | ఇంటర్వ్యూలో కచ్చితంగా అడిగే '10 ప్రశ్నలు' ఏమిటో తెలుసా? | 184 |
| 54. | కెరీర్‌లో 'మిడ్ లెవెల్ సంక్షోభాన్ని' ఎదుర్కోవడం మీకు తెలుసా? | 187 |
| 55. | 'జేమ్స్ బాండ్' లాంటి థ్రిల్లింగ్ ఉద్యోగం చేయాలని ఉందా? | 191 |
| 56. | ఈ 'కెరీర్' తో కంపెనీకి, మీడియాకు మధ్య వారధి మీరే కావచ్చు! | 194 |
| 57. | 9 టు 5 రొటీన్ జాబ్ మీకు నచ్చదా? అయితే ఈ కెరీర్స్ పై లుక్కేయండి | 197 |
| 58. | ఏ 'డిగ్రీ'కి విలువ ఎక్కువ? | 200 |
| 59. | ఈ సరస్వతీ పుత్రులు ఇప్పుడు 'లక్ష్మీపుత్రులు..' ఎందుకు? | 204 |
| 60. | ఆన్ లైన్‌లో లేకుంటే లైన్‌లో లేనట్టే | 207 |
| 61. | సాఫ్ట్ వేర్ అంటే ఫ్యూచర్ "హార్డ్" అయిపోతుంది | 210 |
| 62. | దూసుకొచ్చిన సరికొత్త సూపర్ కెరీర్! | 213 |
| 63. | ఆ డిగ్రీ చదివారా? అయితే మీకు ఉద్యోగం రానట్టే! | 216 |
| 64. | ఈ 'థ్రిల్లింగ్' కెరీర్ పై ఓ లుక్కేయండి | 219 |
| 65. | ఈ 'కెరీర్' లో కిక్కే వేరప్పా! | 222 |
| 66. | ఆఫీస్‌లో మీ గుర్తింపు పెరగాలంటే ఈ '4 పనులు' చేయండి చాలు! | 225 |
| 67. | లైఫ్ కావాలంటే 'లైవ్' లో ఉండాలి! | 228 |
| 68. | ఈ 'మెషిన్ భాష' మంచి కెరీర్‌కు భరోసా | 231 |
| 69. | 'విజ్యుమె'.. జాబ్ మార్కెట్లో కొత్త సెన్సేషన్ | 234 |
| 70. | రిలాక్స్ అయిపోతే 'రిస్క్' లో పడతారు | 237 |
| 71. | ఉద్యోగం కోసమే చదివితే లైఫ్ గల్లంతే! | 240 |
| 72. | ఈ 'ఛేంజ్'..ఓ ఛాలెంజ్! | 244 |
| 73. | డబ్బు, నైపుణ్యం ఏకకాలంలో..! | 247 |
| 74. | మీకు ఎందుకు ఉద్యోగం రాలేదో తెలుసా? | 250 |
| 75. | మంచి విద్యార్థిగా ఎదగాలంటే ఈ 4 సూత్రాలు పాటించండి | 254 |

## మీ 'రిలీవింగ్ లెటరే' మీ 'అప్పాయింట్‌మెంట్ లెటర్'!

'రిలీవింగ్ లెటర్'.. 'అప్పాయింట్‌మెంట్ లెటర్' ఎలా అవుతుంది? అని సందేహపడుతున్నారా? కానీ మీ కెరీర్‌లో విజయవంతమైన ఎత్తుగడ సరిగ్గా ఇక్కడే ఉంది. ఈ ఎత్తుగడను మీరు సరైన రీతిలో వినియోగించుకోగలిగితే మీ ఉద్యోగ జీవితం ఉన్నత శిఖరాలకు చేరుకుంటుంది. ప్రతీ ఉద్యోగార్థి సక్సెస్‌ఫుల్‌గా ఇంటర్వ్యూ పూర్తి చేసాక దేని గురించి ఆలోచిస్తాడు? 'కంపెనీ పనితీరు బాగుంది'.. 'ఆఫర్ చేసిన ప్యాకేజీ పర్వాలేదు'.. 'లాంగ్ కమిట్‌మెంట్ కూడా ఓకే'. అయితే కొత్తగా ఒక కంపెనీలో జాయిన్ అయినప్పుడు ఆలోచించే విధానం కొంచెం వినూత్నంగా, భవిష్యత్తుకు బాటలు వేసేదిగా ఉండాలి. ఇచ్చిన కమిట్‌మెంట్ ఆధారంగా ముందుగా కష్టపడి పనిచేసే తత్వాన్ని అలవర్చుకోవాలి. చేసే పనిని ప్రేమించాలి. ఇచ్చిన ప్రాజెక్ట్ ను పూర్తి శక్తిసామర్థ్యాలు వినియోగించి పూర్తి చేయాలి. ఇవన్నీ కంపెనీకి ఉపయోగపడటంతో పాటు ఉద్యోగి కెరీర్‌కు పటిష్ఠమైన పునాది వేసేదిగా ఉండాలి. ప్రస్తుతం కెరీర్ నిర్మాణం ప్రాథమిక దశలో విద్యార్థులు కొన్ని పొరపాట్లు చేస్తున్నారు. ఆ పొరపాట్లు ఉద్యోగ జీవితంలో కొన్నేళ్ల పాటు వేధిస్తాయి. అలా కాకుండా కెరీర్ ఎటువంటి కుదుపులూ లేకుండా సాఫీగా సాగిపోవాలంటే ప్రతీ ఉద్యోగార్థి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే.

### 'ఆఫర్ లెటర్' ను క్షుణ్ణంగా పరిశీలించండి

ఒక అభ్యర్థి విజయవంతంగా ఇంటర్వ్యూ పూర్తి చేసాక ప్రస్తుతం కంపెనీలు ఆఫర్ లెటర్‌ను ఇస్తున్నాయి. సరిగ్గా ఇక్కడే అభ్యర్థి తన బుర్రకు పదును పెట్టాలి. ఆఫర్ లెటర్‌లోని విషయాలను క్షుణ్ణంగా చదివి ప్యాకేజీ, బాధ్యతలు, కమిట్‌మెంట్ వంటి విషయాలపై ఒక అవగాహనకు రావాలి. అదే విధంగా ఆఫర్ లెటర్ తన సామర్థ్యానికి తగినట్టుగా లేకుంటే, ఆ ఉద్యోగంపై సరైన నిర్ణయం తీసుకోవాలి. అవసరం లేదు అనుకుంటే ఆ ఉద్యోగాన్ని వదులుకోవాలి. అభ్యర్థి ఆఫర్ లెటర్‌కు అంగీకారం

తెలిపాకే కంపెనీలు అప్పాయింట్‌మెంట్ లెటర్‌ను ఇస్తాయి. కాబట్టి ప్రతీ అభ్యర్థీ ఆఫర్ లెటర్ పూర్తిగా పరిశీలించాకే తగిన నిర్ణయానికి రావాలి. ప్రస్తుతం తగిన నైపుణ్యాలు ఉన్నవారికి ఉద్యోగాలకు కొదువ లేదు. కాబట్టి కంపెనీ జాబ్ ఆఫర్ చేసినప్పుడు ఆచితూచి వ్యవహరించడం నేర్చుకోవాలి. ఇటీవలి కాలంలో కొందరు అభ్యర్థులు ఒక కంపెనీలో ఆఫర్ లెటర్‌ను తీసుకుని వేరే కంపెనీలో దాన్ని చూపించి, అక్కడ ప్యాకేజీ పెంచుకునేందుకు ఉపయోగించుకుంటున్నారు. ఇది ఒక స్థాయి వరకే అయితే పర్వాలేదు కానీ పరిమితి దాటితే ఈ విధానం అభ్యర్థికి చేటు చేయవచ్చు. ఎందుకంటే కంపెనీలు మీ సామర్థ్యానికి మించి ఒక్క రూపాయి కూడా అదనంగా మీకు ఇవ్వవని గుర్తుంచుకోండి.

## 'పని'ని ప్రేమించండి

ఒక్కసారి అప్పాయింట్‌మెంట్ లెటర్ తీసుకుని కంపెనీలో జాయిన్ అయ్యాక, మీ పూర్తి శక్తిసామర్థ్యాలను ఉపయోగించి పనిచేయండి. ఉద్యోగాన్ని సాధించడం కంటే పనిచేస్తున్న కంపెనీ పాలసీలు, పని వాతావరణం, సహచరులు ఇలా అన్నింటినీ సమన్వయపర్చుకుని పనిచేయడం అలవర్చుకోవడం అతిపెద్ద సవాలు. ఆ సవాలును స్వీకరించి కంపెనీలో మంచి ఉద్యోగి అనిపించుకునేలా ప్రవర్తించండి. మీకు అప్పగించిన పనిని 100% నిజాయితీతో, నిబద్ధతతో పూర్తి చేయడం అలవర్చుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే రానున్న మీ ఉద్యోగ జీవితానికి ఈ అలవాటే రాచబాట వేస్తుంది. ఈ క్రమంలో ఉద్యోగాన్ని మాత్రమే అమితంగా ప్రేమించండి కానీ, కంపెనీని కాదని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే కంపెనీ కూడా మీ పనినే కోరుకుంటుంది కానీ వ్యక్తిగతంగా మిమ్మల్ని కాదు. పనిని ప్రేమించడం వలన మీరు ఏ కంపెనీలో అయినా ఇమిడిపోగలుతారు. కానీ పని చేసినంత కాలం సంస్థకు ఉపయోగపడే విలువైన ఉద్యోగి అని కంపెనీ గుర్తించేలా చూసుకోండి. వివాదరహితుడిగా, పనిని ప్రేమించే క్రమశిక్షణ కలిగిన ఉద్యోగిగా కంపెనీ మిమ్మల్ని గుర్తిస్తే మీరు కెరీర్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తొలి అడుగు పడినట్టే.

## 'ది బెస్ట్' అనిపించుకోండి!

కెరీర్‌లో ఉన్నతికి కంపెనీ మారాలనుకున్నప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీ పాలసీల ప్రకారం నడుచుకోవడం చాలా ముఖ్యం. రాజీనామా చేసేముందు కంపెనీ ఇచ్చిన నోటీస్ పీరియడ్ ను అంగీకరించి, వాళ్ల పాలసీలకు విలువనివ్వడం తప్పనిసరి.